క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 'ఆడుదాం ఆంధ్ర'



ఉండిలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ విజేతలకు బహుమతులు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: నియోజకవర్గంలోని క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసి దానికి పదునుపెట్టేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. సోమవారం ఉండి జెడ్పీ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి ఆటల పోటీల విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలతో పాటు ప్రథమ స్థానానికి రూ.35 వేలు, ద్వితీయ స్థానానికి రూ.15 వేలు, తృతీయ స్థానానికి రూ.5 వేలు చొప్పున చెక్కులను క్రీడాకారులకు అందజేశారు. అనంతరం పీవీఎల్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో గెలిచిన క్రీడాకారులు ఎంత నగదు బహుమతి అందుకుంటారో దానికి రెట్టింపు నగదు బహుమతి వ్యక్తిగతంగా అందజేస్తానని అన్నారు. నియోజకవర్గ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఈ బహుమతిని ప్రకటిస్తున్నానని అన్నారు. మండల స్థాయిలో ఐదు బహుమతులు అందుకున్న ఎన్నార్పీ అగ్రహారం క్రీడాకారులను ప్రత్యేకం అభినందించారు. ఈ సందర్భంగా పీడీలు, పీఈటీలు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, శిరీష విశ్వనాథరాజు, సర్పంచ్‌లు కమతం సౌజన్యబెనర్జీ, సూరవరపు కనకదుర్గవెంకటాచార్యులు, జానపద కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఆకివీడు మున్సిపల్ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్ పుప్పాల పండు, కరిమెరక శివనాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున, గుండాబత్తుల సుబ్బారావు, బడుగు బాలాజీ, రాయి సతీష్, అంగర రాంబాబు, మునుకోలు సింహాచలం, ఎంపీడీవోలు ఎస్ రవీంద్ర, భాస్కరరావు పాల్గొన్నారు.

నియోజకవర్గ విజేతలు వీరే..

క్రికెట్ పోటీ పురుషుల విభాగంలో ఆకివీడు, ఎన్నార్పీ అగ్రహారం, శృంగవృక్షం జట్లు ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచాయి. మహిళల విభాగంలో ఆకివీడు, ఎన్నార్పీ అగ్రహారం, కలవపూడి జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో ఆకివీడు, ఉండి, శృంగవృక్షం జట్లు, మహిళల విభాగంలో శృంగవృక్షం, ఆకివీడు, చిలుకూరు జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. కబడ్డీలో పురుషుల విభాగంలో కోపల్లె, ఎన్నార్పీ అగ్రహారం, సిద్ధాపురం జట్లు, మహిళల విభాగంలో ఎన్నార్పీ అగ్రహారం, ఆకివీడు, ఏలూరుపాడు జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. వాలీబాల్ పురుషుల విభాగంలో కాళ్ళ, పెన్నాడ అగ్రహారం, దుంపగడప జట్లు, మహిళల విభాగంలో ఆకివీడు, పెదపుల్లేరు, జువ్వలపాలెం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఖోఖోలో పురుషుల విభాగంలో మోగల్లు, దొడ్డనపూడి, సిద్ధాపురం జట్లు, మహిళల విభాగంలో మోగల్లు, ఎన్నార్పీ అగ్రహారం, సిద్ధాపురం జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.

క్లుప్తంగా

అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

కాళ్ల: అన్నదాన భవన నిర్మాణానికి కాళ్ళకూరు ఆండాళ్ గోష్ఠి సభ్యులు విరాళం అందజేయడం అభినందనీయమని ఆలయ కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ అన్నారు. కాళ్ళకూరు గ్రామంలో వేంచేసి యున్న స్వయం భూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు గ్రామానికి చెందిన భూపతిరాజు సుబ్బరాజు, నాగమ్మ జ్ఞాపకార్థం కుమారుడు భూపతిరాజు నర్సింహరాజు రూ:5,000, పొత్తూరి వెంకటరాజు రూ:25,000, భీమవరానికి చెందిన గోమగుంట్ల వెంకట నాగ రామ సుశాంత్ రూ.12,006 అన్నదాన భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు.

జూదరుల అరెస్టు

భీమవరం: భీమవరం టౌన్ హాలులో పేకాడుతున్న 10 మందిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి టౌన్ హాలులో పేకాడుతున్నట్లు సమాచారం అందటంతో దాడిచేయగా 10 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.11,320 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు.

కోడి పందేలపై దాడి

పాలకోడేరు: రెండు వేర్వేరు చోట్ల కోడి పందేలు ఆడుతున్న వారిపై దాడి చేసి, పది మందిపై కేసులు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం గొల్లలకోడేరులో దాడి చేసి రూ.56,000 స్వాధీనం చేసుకుని, ఆరుగురిపై, బంటుమిల్లిలో దాడి చేసి నలుగురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నాలుగు సెల్ ఫోన్లు, నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



సరిపల్లిలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: విద్యార్థి దశ నుంచే వృత్తినైపుణ్యంపై అవగాహన పెంచుకోవాలని సరిపల్లి సర్పంచ్ ఈదా సురేష్‌బాబు, ఎంపీటీసీ చిన్నం వెంకట్రావు అన్నారు. సోమవారం నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 18 మంది 8వ తరగతి విద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గమిడి మధుబాబు, మైలాబత్తుల కృష్ణంరాజు, కేదాసు శోభనరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పశు సంపదను సంరక్షించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ప్రమీలారాణి

పెనుగొండ: స్థానిక ఎస్వీకేపీ అండ్ పి వెంకన్న జూనియర్ కళాశాలలో సోమవారం జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ప్రమీలారాణి మాట్లాడుతూ పశు సంపదను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవడం ద్వారా పశువులను రక్షించుకోవచ్చునన్నారు. పండ్ల చెట్లు పెంపకంతో పక్షుల సంతతిని పెంచుకోవచ్చునన్నారు. పక్షోత్సవాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు 'ఆడుదాం ఆంధ్ర' ముగింపు కార్యక్రమం

నరసాపురం: నరసాపురం నియోజకవర్గ స్థాయి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం మంగళవారం ఉదయం 8.30 గంటలకు స్థానిక వైఎన్ కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన విజేతలకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు బహుమతులు అందజేయనున్నారు.

నరసాపురం రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నరసాపురం: నరసాపురం రోటరీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని స్థానిక అప్పన ప్లాజాలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కె.శ్రీనివాస్, పి.సత్యనారాయణ, కోశాధికారిగా నవీన్ గుప్తా ఎన్నికయ్యారు. మొత్తం 16 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కమిటీ ఏర్పడింది. ఈ ఏడాది క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు నూతన కార్యవర్గం తెలిపింది.

పేదలకు వైద్యం జగనన్న బాధ్యత

యలమంచిలి: రాష్ట్రంలో ప్రతి పేదవాడి మెరుగైన వైద్యం బాధ్యత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్నారని మేడపాడు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను సోమవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి పేదలకు అండగా నిలిచారన్నారు. ఆయన వారసుడిగా సీఎం వైఎస్ జగన్ ఉచిత వైద్యాన్ని రూ.25 లక్షలకు పెంచడమే కాక, పథకం వర్తించే వ్యాధుల సంఖ్యను పెంచారన్నారు. ఎంపీటీసీ దేగల సూర్యప్రభ, నాయకులు గంధం సత్యకీర్తి, దేగల వెంకటేశ్వరరావు, అడబాల రామ్మోహనరావు డిజిటల్ అసిస్టెంట్ ఆలీషా పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

ప్రభుత్వ విప్ శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ శ్రీనివాస్

భీమవరం: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలపై సమీక్షించిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. కార్పొరేట్ వైద్యాన్ని సైతం పేదలకు ఉచితంగా అందించేలా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టగా, అనంతరం అధికారంలోకి వచ్చిన పాలకులు ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక ప్రజా ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించి టీడీపీ ప్రభుత్వంలో కార్పొరేట్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలను పూర్తిగా చెల్లించి తిరిగి తండ్రి బాటలోనే వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నారన్నారు. 2019లో ఆరోగ్యశ్రీ పథకంలో కేవలం రూ.2 లక్షల వరకు మాత్రమే ఉచితంగా వైద్యం అందగా, దానిని రూ.5 లక్షలకు తాజాగా రూ.25 లక్షలకు పెంచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వర్తించని రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కూడా వైద్యసహాయాన్ని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీనివాస్ వివరించారు. గ్రామ, మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంతో పాటు వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ పేరుతో ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచారని తెలిపారు. భీమవరం నియోజకవర్గంలోని ప్రజలతో పాటు సరిహద్దు జిల్లాల ప్రజలకు ఉపయోగపడేలా భీమవరంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తూనే విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత కల్పించారని ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు.

రైల్వే ప్రయాణికుల భద్రతపై అవగాహన

భీమవరం: భీమవరం టుటౌన్ రైల్వేస్టేషన్‌లో సోమవారం రైల్వే ప్రయాణికుల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే ఎస్సై పీటీవీ రమణ మాట్లాడుతూ రైలులో ప్రయాణించే సమయంలో రైలు ఎక్కే,, దిగే సమయాల్లో అత్యంత జాగ్రతగా ఉండాలన్నారు. రైలు కదులుతుండగా ఎక్కడం, దిగడం ప్రమాదకరమని చెప్పారు. అలాగే ప్రయాణికులు తమ విలువైన వస్తువులను అత్యంత జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని ప్రయాణికులకు సూచించారు. కార్యక్రమంలో రైల్వే కానిస్టేబుల్ బి.రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

భీమవరం: పట్టణంలోని మారుతీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానిక సెంట్రల్ పార్క్ గ్రంథాలయం వద్ద కామన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా వలవల నర్సింహరావు, పంపన శ్రీనివాసరావు, కోశాధికారిగా పావిరాల రామమోహన్‌రావు, ఉపాధ్యక్షునిగా చేకూరి వెంకట నర్సింహరాజు, జాయింట్ సెక్రటరీగా కొవ్విలి శ్రీనివాసరావు తదితరులతో ఎన్నికల అధికారి కొత్తపల్లి సూర్యనారాయణరాజు ప్రమాణ స్వీకారం చేయించారు.

నేడు వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం

ఉండి: పాందువ్వలో మంగళవారం ఉదయం 9 గంటలకు నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ప్రారంభిస్తారని వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన తెలిపారు.

జల జీవన్ మిషన్ నిధులతో పైప్‌లైన్ల విస్తరణ



కోళ్లపర్రులో పైప్‌లైన్ పనులకు భూమి పూజ చేసిన పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: జల జీవన్ మిషన్ నిధులతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పైప్‌లైన్ల విస్తరణ, ఓహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. మండలంలోని కోళ్లపర్రు గ్రామంలో రూ.15 లక్షల నిధులతో పైప్‌లైన్ నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా పైప్‌లైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల వైసీపీ, యూత్ అధ్యక్షులు అన్యం కృష్ణ, చిక్కాల చిన్నా, అంబటి రమేష్, దింటకుర్తి వెంకన్న, కేశిరెడ్డి దిలీప్, పాశం నర్సింహారావు, కేశిరెడ్డి వాసు, వెంకటరత్నం, నాగరాజు, షడ్రక్ పాల్గొన్నారు.

జామి శ్రీనివాస్‌ను పరామర్శించిన పీవీఎల్

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి భర్త, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు జామి శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆకాంక్షించారు. సోమ వారం ఆయన నివాసంలో పీవీఎల్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు కేశిరెడ్డి మురళీ, మోరాజ్యోతిరెడ్డి, వంగాజ్యోత్స్న, కఠారి జయలక్ష్మి, అంబటి రమేష్, పలువురు నాయకులున్నారు.

రబీ సాగుకు పూర్తిస్థాయిలో నీటి సరఫరా



కాళింగగూడెం వద్ద ఓల్డ్ వయ్యేరు పంట కాలువను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: డెల్టా ప్రాంతంలో శివారు ప్రాంతంగా ఉన్న ఉండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పంట పొలాలకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలూ తీసుకున్నట్లు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. మండలంలోని ఓల్డ్ వయ్యేరు పంట కాల్వలో దట్టంగా ఆవరించిన గుర్రపు డెక్క, తూడును జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను), సిద్ధాపురం ఉప సర్పంచ్ ఇందుకూరి నారాయణరాజు ఆర్థిక సహకారంతో తొలగించారు. తూడు తొలగింపును సోమవారం పీవీఎల్ చినకాపవరం లాకుల వద్ద నుంచి కాళింగ గూడెం లాకుల వరకూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని కాలువలను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. కాలువలో తూడు తొలగింపునకు ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లోనే నిధులు మంజూరు చేసి, టెండర్లు పిలిచి ఆమోదం తెలిపిందన్నారు. సంబంధిత కాంట్రాక్టర్, డ్రెయినేజీ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయలేదన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించేందుకు జెడ్పీటీసీ యండగండి శ్రీను, ఉపసర్పంచ్ నారాయణరాజు తమ సొంత ఖర్చులతో కాలువలో తూడు తొలగించడంతో శివారు ప్రాంతాలకు కూడా నీరు సరఫరా అవుతోందని తెలిపారు. జెడ్పీటీసీ యండగండి శ్రీను మాట్లాడుతూ రబీ సాగుకు నీటి ఎద్దడి ఉండదని దీనిపై రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు అన్యెం కృష్ణ, పుప్పాల పండు, అంబటి రమేష్, కఠారి రామకృష్ణ(రాము), కేశిరెడ్డి దిలీప్, వెంకటరత్నం, సర్పంచ్ చిగురుపాటి చిట్టిబాబు, షడ్రక్, దింటకుర్తి వెంకన్న, పాశం నర్సింహరావు, కేశిరెడ్డి వాసు, తాటిపర్తి ఏసు, అల్లూరి నాగరాజు, తోట కృష్ణ, బందారు నాగరాజు, గురువెల్లి రఘుప్రసాద్, హనుమంతు మధు, గణపతి పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



భీమవరం 25వ వార్డులో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని 25, 7వ వార్డుల్లో సోమవారం టిడ్కో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను వైఎస్సార్ సీపీ నాయకులు అందజేశారు. పార్టీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్ మాట్లాడుతున్న దేశంలోనే పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దక్కిందన్నారు. లక్షలు విలువ చేసే టిడ్కో ఇళ్లను పేదలకు ఉచితంగా అందించి వారికి భరోసా కల్పించారన్నారు. భీమవరంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ టిడ్కో ఇళ్లకు సంబంధించి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించి లబ్ధిదారులకు అందజేయడంలో ఎంతో కృషి చేశారన్నారు. రెండు విడతలుగా ఆయన 5,800 ఇళ్ల అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గంటా సుందర్ కుమార్, మాజీ కౌన్సిలర్ వాసర్ల ముత్యాలరావు, చెల్లబోయిన సూర్యప్రకాష్, పోతుల జక్రీ, కోనాల బన్ను, కండిపల్లి గుర్నాథ్, విపర్తి సత్యవేణి, లూషిఫర్, విజయలక్ష్మి, శాంతికుమార్, మధు, పత్తివాడ శేషు, బాలం శ్రీను, వైఎస్సార్ సీపీ వార్డు నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

21 ఉత్తమ కవితా రచనలు ఎంపిక

భీమవరం: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సర్వోదయ మండలి జిల్లా వ్యాప్తంగా గాంధేయం అనే అంశంపై నిర్వహించిన కవితా రచనల పోటీల్లో 21 మంది ఉత్తమ రచనలకు ఎంపికయ్యారని మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు సోమవారం తెలిపారు. ఎంపికైన వారిలో కె.సీతాదేవి రామకృష్ణ, యు.స్వర్ణకుమార్, డి.రామనాగేశ్వరరావు (భీమవరం), పి.సాయిబాబా(వీరవాసరం), వేమూరి శ్రీనివాస్, యు.కనకదుర్గ, డి.శ్రీరామకృష్ణంరాజు (తాడేపల్లి గూడెం), టి.లక్ష్మీనర్సింహమూర్తి(పాలకోడేరు), ఎస్.వెంకటేశ్వరరావు(తణుకు), ఏపీ సుబ్బారావు, ఎస్.ముంతాజ్ బేగం(ఏలూరు), ఎం.సూర్యనారాయణ(పెద అమిరం), వి.వెంకటరావు(మట్లపాలెం), డి.హేమంత్‌సింగ్(పాలకొల్లు), ఎం.మదన్‌మోహన్(క్రై కరం), వై.పాండురంగ(గణపవరం), జి.మహాలక్ష్మి(ములపర్రు), సీహెచ్ సుబ్బరావు(పెనుగొండ), కె.జయసుధ(పూళ్ల), ఎల్.శశికళ(ఆకివీడు), జి.శేషేంద్రరావు (అత్తిలి) ఎంపికయ్యారని చెప్పారు. విజేతలకు ఈనెల 30వ తేదీన పెదనింద్రకొలను మహాత్మాగాంధీ భవనంలో కవితా పురస్కారాలు, బహుమతులు అందజేస్తామని, అలాగే గాంధేయం పుస్తకావిష్కరణ ఉంటుందని ప్రసాదరాజు తెలిపారు.

శాంతి ప్రదర్శనలు, సర్వమత ప్రార్థనలు

మహాత్మా గాంధీ 76వ వర్ధంతి పురస్కరించుకుని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గాంధీ మండల పాల వద్ద శాంతి ప్రదర్శనలు, సర్వమత ప్రార్థనలు నిర్వహించనున్నట్లు ప్రసాదరాజు తెలిపారు. అలాగే పెదనింద్రకొలను మహాత్మా గాంధీ భవనం వద్ద శాంతిసేవ ర్యాలీ – చలో గాంధీ భవనం కార్యక్రమం చేపట్టనున్నారు.

ఆకివీడు పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో ధర్నా

ఆకివీడు: కౌలు పొలం వివాదం నేపథ్యంలో మండలంలోని చినకాపవరంలో పెద్దిరెడ్డి జాన్‌పీటర్ (24) అనే యువకుడు మృతి సంఘటనపై సోమవారం మృతుడి బంధువులు, గ్రామస్తులు పోలీస్‌స్టేషన్ ఎదుట, జాతీయ రహదారిపై ధర్నా చేశారు. సీఐ సత్యనారాయణ, ముగ్గురు ఎస్సైలు బాధితులతో చర్చలు జరిపి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై బీ.నాగబాబు చెప్పారు. మృతుడు తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించామన్నారు. సుమారు ఐదు గంటల పాటు ధర్నా చేయడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్



మాట్లాడుతున్న బడుగు బాలాజీ గౌడ్

పాలకోడేరు: ఆంధ్రప్రదేశ్‌లో బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బడుగు బాలాజీ గౌడ్ అన్నారు గొరగనమూడిలో మాజీ సర్పంచ్ చెల్లబోయిన పాపారావు నివాసంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణనతో బీసీల జనాభా తేటతెల్లమవుతుందని, దీన్ని ఓర్వలేక విమర్శలు చేస్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చరిత్రహీనులుగా మిగిలిపోతారని ఆరోపించారు. విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ కుల గణన బీసీలకు అత్యంత ఉపయోగమని అన్నారు. మాజీ సర్పంచ్ చెల్లబోయిన పాపారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గౌడ, శెట్టి బలిజలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు. మాజీ సర్పంచ్ వీరమల్లు బోస్ మాట్లాడుతూ త్వరలో ఉండి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ గౌడ, శెట్టిబలిజ నాయకుల సమావేశం ఏర్పాటు చేసి వైఎస్సార్ సీపీ గెలుపునకు వ్యూహరచన చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బాలం తులసీ, బొక్కా శ్రీను, గుత్తుల శివకృష్ణ, గూడవల్లి అన్నవరం పాల్గొన్నారు.

డ్రైవర్లకు కంటి పరీక్షలు

పాలకొల్లు అర్బన్: వాహనాలను నడిపే డ్రైవర్లు కంటి చూపును పరిరక్షించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు కోరారు. 35వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా లయన్స్ క్లబ్ సహకారంతో డ్రైవర్లకు సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని వెంకటేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. ఫిబ్రవరి 3న రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ రోడ్ షో, 8న నరసాపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో కంటి వైద్య శిబిరం, 17న పాలకొల్లు సెయింట్ మేరీ స్కూల్‌లో క్విజ్ పోటీలు, 19న పాలకొల్లులో రహదారి భద్రతా వారోత్సవాల ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. శిబిరంలో 199 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 46 మందికి కళ్ల జోళ్లు అవసరమని గుర్తించి ఉచితంగా అందజేయడానికి ఎంవీఐ వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. అలాగే 10 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పి.రామస్వామి, రమేష్, లయన్స్‌క్లబ్ అధ్య, కార్యదర్శులు ముచ్చర్ల సత్యనారాయణ, మాఘం నారాయణరావు, కోశాధికారి గోనెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాగవర్మకు జాతీయ సమైక్యతా పురస్కారం



నాగవర్మను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం: భీమవరం డీఎన్నార్ కళాశాల అధ్యాపకుడు అల్లూరి వెంకట నాగవర్మను విజయవాడ లయన్స్ క్లబ్ జాతీయ సమైక్యతా పురస్కారంతో సత్కరించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారి సేవలకు గుర్తింపుగా పురస్కారాలను ప్రదానం చేయగా, వెంకట నాగవర్మ ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న సందర్భంగా జాతీయ సమైక్యతా పురస్కారంతో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ కె.కృష్ణవేణి చేతుల మీదుగా సన్మానించారు. పురస్కార గ్రహీత నాగవర్మను కళాశాల అధ్యక్షుడు గోకరాజు వెంకట నర్సింహరాజు, సెక్రటరీ, కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి, అధ్యాపకులు అభినందించారు

వైఎస్సార్ సీపీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

పోడూరు: జిన్నూరు శివారు నరసింహారావు పేటలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కట్టా గోపాలం (62) కుటుంబ సభ్యులను సోమవారం సొసైటీ చైర్మన్ చైర్మన్ డీటీడీసీ బాబు పరామర్శించారు. జిన్నూరు అన్నపూర్ణమ్మ గుడి వద్ద పాలకొల్లు – మార్టేరు రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గోపాలం తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రగాయాలతో ఉన్న ఆయనను స్థానికులు పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గోపాలంకు భార్య లీలావతి, వివాహితులైన ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. గోపాలం కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని సొసైటీ చైర్మన్ బాబు ధైర్యం చెప్పారు. పరామర్శించి వారిలో సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు(బుజ్జి), వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు భూపతిరాజు సూర్పరాజు, కార్యదర్శి మీసాల దాన వెంకట నరసింహులు, జిత్తుగ శ్రీను ఉన్నారు.